క్లుప్తంగా

టీటీడీ చైర్మన్ భూమనను కలిసిన ఆదిమూలం



తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని కలిసిన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం

తిరుపతి మంగళం: టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని సోమవా రం మకర సంక్రాంతి సందర్భంగా పద్మావతిపురం లోని ఎమ్మెల్యే నివాసంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మర్యాదపూర్వకంగా కలి శారు. ఎమ్మెల్యే కరుణాకరరెడ్డికి దుశ్శాలువా కప్పి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిం డాయి క్యూ లైన్ ఏటీసీ వద్దకు చేరుకుంది. సోమవారం అర్ధరాత్రి వరకు 80,964 మంది స్వామివారిని దర్శించుకోగా 27,657 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివా రికి కానుకల రూపంలో హుండీలో రూ.3.89 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 24 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

వాలీబాల్ టోర్నమెంట్ విజేత ఎస్‌జే హీరోస్



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

తిరుపతి కల్చరల్: వాలీబాల్ టోర్నమెంట్ విజే తగా ఎస్‌జే హీరోస్ టీం నిలిచి ట్రోఫీ గెలుచుకుం ది. సంక్రాంతి సందర్భంగా వాయుపుత్ర ఆర్ట్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఓటేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ టోర్నమెం ట్ నిర్వహించారు. ఈ పోటీలలో విన్నర్‌గా ఎస్‌జే హీరోస్ టీం, రన్నర్‌గా కిషోర్ టీం నిలిచింది. పోటీలకు ముఖ్య అతిథులుగా తిరుపతి ఒలిపింక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్, భీమాస్ హోటల్ అధినేత అశోక్ కాసారం హరీష్ హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో వాయుపుత్ర ఆర్ట్స్ అధినేత బి.సోమసుం దరం, క్రీడాకారులు పాల్గొన్నారు.

చిల్లీస్‌లో సంక్రాంతి సంబరాలు



ముగ్గుల పోటీలో గెలుపొంది బహుమతులు అందుకున్న విజేతలు

తిరుపతి కల్చరల్: ఎయిర్ బైపాస్ రోడ్డులోని చిల్లీస్ రెస్టారెంట్స్ అండ్ హోటల్స్‌లో రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు చిల్లీస్ అంజి ఆధ్వర్యంలో మంగళవారం వేడుకగా సం క్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భం గా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 200 మంది మహిళలు పాల్గొన్నారు. అద్భుతరీతిలో రంగవల్లి కలు తీర్చిదిద్దారు. ఇందులో గెలుపొందిన విజేత లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. 4 నుంచి 10వ స్థానం పొందిన వారికి ఒక్కొక్కరికి రూ.1500లు విలువ చేసే డిజిటల్ అలారం, బ్లూటూత్ స్పీకర్స్‌ను చిల్లీస్ అంజి చేతుల మీదుగా అందజేశారు. మొదటి పది బహుమతులు పొందిన మునికుమారి, నం దిని, సిసిరా, నీలామణి, సాయిప్రసన్న, తనుశ్రీ, స్వాతి, భువన, నాగవర్దిని, వెంకటేశ్వరమ్మలను ప్రత్యేకంగా అభినందించారు. చిల్లీస్ రెస్టారెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హరివరాసనం..



పూజలు చేస్తున్న వేదపండితులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని పద హారు కాళ్ల మండపం వద్ద సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అయప్పస్వామికి ప్ర త్యేక పూజలు నిర్వహించారు. తొలుత అర్చకు లు, వేదపండితులు ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివా రికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, సుగంధ పరి మళ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్దసం ఖ్యలో విచ్చేసి స్వామివారని దర్శించుకున్నారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీని వాసులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళ హస్తీశ్వరస్వామిని మంగళవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచే శారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గోపూజోత్సవం



గోమాతకు హారతి ఇస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి



హరిదాసుకు ప్రసాదాలు అందజేత



గోమాతకు మొక్కుతున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి



గోపూజోత్సవం సందర్భంగా కోలాటాలు

వేడుకగా గోదాదేవి పరిణయోత్సవం

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో మంగళవారం సాయంత్రం గోదాదేవి పరిణయోత్సవం వేడుకగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు ఆలయంలోని శ్రీపుం డరీకవల్లీ అమ్మవారి ఆలయం వద్ద శ్రీకృష్ణ స్వామి వారికి, గోదాదేవి అమ్మవారికి పరిణయోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, సూపరిం టెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు శ్రీగోవిందుడి పార్వేట ఉత్సవం

శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో బుధ వారం పార్వేట ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజ స్వామివారిని, శ్రీఆండాళ్ అమ్మవారిని రేణిగుంట రోడ్డులోని పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ ఆస్థానం నిర్వహించి తిరిగి ఆలయానికి ఊరేగింపుగా చేరుకుంటారు.



శ్రీగోదా పరిణయోత్సవం చేపడుతున్న అర్చక పండితులు

ముగ్గుల పోటీల హంగామా



ముగ్గులను పరిశీలిస్తున్న గ్రామ పెద్దలు

భాకరాపేట: ఎర్రావారిపాళెం మండలం ఉదయమా ణిక్యం గ్రామంలో ప్రతి ఏడాది నిర్వహించే సంక్రాం తి ముగ్గుల పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొ న్నారు. సోమవారం గ్రామంలోని ప్రధాన వీధిలో 120 మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. వారికి నచ్చిన ముగ్గులు వేసి రంగులు దిద్ది ప్రత్యేక ఆకర్ష ణగా నిలిపారు. గ్రామంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మోడెం చెంగల్‌రాయుడు, గ్రామ పెద్దలు ప్రభాకర్, శ్రీనివాసులు, వెంకటరత్నం, రాజమ్మ , రాజేంద్ర, వెంక టరమణ ముగ్గులను పరి శీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహు మతులు ప్రదానం చేశారు.

తిరుపతి గంగమ్మకు విశేష పూజలు



విశేషాలంకరణలో తిరుపతి గంగమ్మ

భాకరాపేట: సంక్రాంతి ఉత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా చిన్నగొట్టిగల్లులోని తిరుపతి గంగమ్మకు విశేష పూజలు నిర్వహిం చారు. మంగళవారం ఉదయం వేకువ జామున అమ్మవారిని శాస్త్రోక్తంగా నిద్ర మేల్కొలిపి అభిషే కం, అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్య అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఆకతాయిల ‘మంటలు’!

– మత్స్యశాఖ కార్యాలయంలో చెలరేగిన మంటలు

తిరుపతి అర్బన్: ఆకతాయిల ఆగడాలతో తిరుపతి మత్స్యశాఖ కార్యాలయ ప్రాంగణంలో మంటలు చెలరే గాయి. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. వివరాలు.. తిరుపతి టౌన్‌క్లబ్ సమీపంలో మత్స్యశాఖ జిల్లా కార్యాలయం ఉంది. దీని ముందు భాగంలోనే మత్స్య కార్యదర్శి కార్యాలయం వద్ద పలు గేట్లకు తాళాలు లేవు. సోమవారం సాయంత్రం కొందరు ఆక తాయిలు మద్యం సేవించిన తర్వాత అక్కడే ఉన్న చెత్త కుప్పకు నిప్పుపెట్టారు. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దక్షిణం వైపు 10 మీటర్ల దూరంలోనే పెట్రోల్ బంకు, ఉత్తరం వైపు ఏడు మీటర్ల దూరంలోనే ట్రెజరీ కార్యాలయం ఉంది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే మంటలను అదుపుచే శారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా వుండగా ఇటీవల రెండు నెలల వ్యవధిలో మత్స్యశాఖ కార్యాలయంలో నాలుగు సార్లు చోరీలు జరిగాయి. రెం డు సార్లు విద్యుత్ వైర్లు కత్తిరించి ఎత్తుకెళ్లగా.. విద్యుత్ మోటార్ మరో రెండు సార్లు చోరీకి గురైంది. విధిలేని పరిస్థితుల్లో జాలర్ల సమక్షంలో పెంచుతున్న 30 లక్షల చేప పిల్లలను అధికారులు కల్యాణి డ్యామ్‌కు మార్పుచే శారు. ఇలాంటి పరిస్థితి మరోసారి తలెత్తకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామని జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు తెలిపారు.



మత్స్యశాఖ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో మంటలు

ఘనంగా జాతీయ సైనిక దినోత్సవం



విశ్రాంత సైనికులతో లయన్స్‌క్లబ్ సభ్యులు

పాకాల: దామలచెరువులో జాతీయ సైనిక దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం లయ న్స్‌క్లబ్ అధ్యక్షుడు నాగూర్‌బాషా ఆధ్వర్యంలో కార్య దర్శి ఆనందయ్య, కోశాధికారి రెడ్డిబాషా సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా లయన్ సివి.భానుమూర్తిరెడ్డి, కె.ఎహసా నుల్లా, కేఎస్.మస్తాన్, డీసీ రామయ్య కార్యక్రమా నికి హాజరయ్యారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా దేశానికి రక్షణ కల్పించే సైనికులకు పాదాభివంద నాలు అర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత సైని కులు 29 మందికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలు వాలు కప్పి, మొమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు గులాబ్జాన్, ఆర్‌పి.నాగూర్, సైదుల్లా, మహమ్మద్, కెబి.ఖాద ర్‌బాషా, సతీష్, నిజాముద్దీన్, బషీర్, విశ్రాంత సైనికులు పాల్గొన్నారు.

సంబరాల్లో మమేకం



రంగంపేటలో జరిగిన పశువుల పండుగ సంబరాల్లో తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆయన తమ్ముడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు.

కనుల పండువగా రథోత్సవం

- నేడు ఎమ్మెల్యే చెవిరెడ్డి పట్టు వస్త్రాల సమర్పణ

చంద్రగిరి: సంక్రాంతి మహోత్సవాల్లో భాగంగా చం ద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ దేవి ఆలయంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇందులో మంగళవారం ఉదయం అమ్మవారు రథంపై ఆశీనులపై పురవీధుల్లో ఊరే గుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రథోత్సవం ముందు చెక్క భజనలు, కోలాటాలు, సాంప్ర దాయ నృత్యాలు సాగుతుండగా భక్తులు రథాన్ని ముందుకు లాగారు. సోమవారం సాయంత్రం భూత వాహనంపై అమ్మవారి మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అంతక ముందు ఉదయం అమ్మవారితోపాటు పరివార దేవతలకు అభిషేకం, అలంకరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం అమ్మవారు సింహ వాహనంపై ఆశీనులై దుర్గ అలం కరణలో భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈఓ తిమ్మారెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, ఉత్సవ ఉభయదాతలు పాల్గొన్నారు.



రథోత్సవంపై దర్శనమిస్తున్న శ్రీమూలస్థాన ఎల్లమ్మ అమ్మవారు

నేడు ఎమ్మెల్యే పట్టు వస్త్రాల సమర్పణ

శ్రీమూలస్థాన ఎల్లమ్మ అమ్మవారి కొండ చుట్టు మహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. ఉదయం స్థానిక శ్రీకోదండరామాలయం నుంచి ఊరేగిం పుగా ఆలయం వద్దకు చేరుకోనున్నారు. అనం తరం అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించను న్నారు.

హెచ్‌ఎంఎన్ క్రికెట్ విజేతలకు బహుమతి ప్రదానం

పాకాల: మద్దినాయనపల్లి గ్రామంలో సంక్రాంతి రోజున హెచ్‌ఎంఎన్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో టోర్నమెంట్ నిర్వహించారు. ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు టోర్నమెంట్ సాగింది. సోమవారం ఫైనల్స్ నిర్వహించారు. ఈ టోర్నమెం ట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొనగా, పీవీసీ లెవన్స్ విన్నర్స్‌గా, కేవీఎల్ లెవన్స్ జట్లు రన్నర్స్‌గా నిలిచాయి. పీవీపీ లెవన్స్ టీంకు చెందిన నవీన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బి.రాకేష్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. విజేతలకు నగదు బహుమతిని వైఎస్ఆర్ సీపీ మొగరాల డివి జన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జయదేవ్, రాయలసీమ మోహన్, శివశంకర్, రాజారెడ్డి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు